"ఏమిటా నిజం?" వెంటనే అడిగాడాయన.

"జీవితాన్ని వాస్తవంతో కాకుండా అనుభవంతో విశ్లేషించమని........వాస్తవానికి, అనుభవానికి మధ్య సరిహద్దు రేఖ.......హ్యూమన్ ఫీలింగ్ బిజినెస్ కైనా, బ్రతుక్కయినా యిదే మూలం. ఫీలింగ్......స్పందన లేనిదే ప్రపంచమ లేదు కదు సార్?"

చప్పట్లు కొట్టాడాయన.

"గుడ్! చాలామంది బిజినెస్ పర్సనాలిటీస్‌కు తెలియని గొప్ప నిజం నీ నోటి ద్వారా రావడం నాకాశ్చర్యంగా వుంది" ఆ సమయంలో ఆయనకి గుర్తొచ్చిన వ్య క్తి మహంత......మహంత తనతో చేసిన ఛాలెంజ్.

"చూడండి దేశ్‌ముఖ్ సాబ్......స్మాల్ బెట్. వర్క్ ప్లానింగ్‌ని నమ్మే మీరు, అదృష్టం వంతుణ్నయిన నన్ను ఓడించగలరా? చెప్పండి నా ఎంపైర్‌ని కూలదోయగలరా? గట్స్ వుంటే బెట్ కట్టండి. కమాన్........టెల్ టెల్......టెల్‌మీ సార్? మహంత చేసిన ఛాలెంజ్, మహంత ముఖం గుర్తొస్తున్న కొద్దీ అయన ముఖం వివర్ణమౌతుంది. అతని నరాలలో తెలీని ప్రకంపన. "హౌ డేర్ హి ఈజ్ .......నాతో ఛాలెంజ్ చేస్తాడా?" గుండె కుహరంలో సుడులు తిరుగుతున్న మాటలు బయటకొచ్చేశాయి.

విస్తుపోయి చూస్తోంది నిశాంత.

"మిస్టర్ మహంతా.........నీ ఎంపైర్‌ని పడగొట్టడానికి నా తెలివి తేటలే వుపయోగించాల్సిన అవసరంలేదు రోడ్డు మీద పోయే ఒక అమ్మయిని పిచ్చి ట్రైనింగ్ యిస్తే చాలు" తను చేసిన ఎదురు ఛాలెంజ్ గుర్తు కొచ్చి నవ్వుకున్నాడాయన.

"ఏమిటి సార్ సడన్‌గా నీ ముఖం అలా మారిపోయింది." అలా ఆడుగుతున్న నిశాంత ముఖంలోకి చూశాడాయన.

"ఏం లేదు" తాపీగా అన్నాడాయన.

"సార్ .......మీరు రైఫిల్‌లోకి తూటాలు నింపే ప్రయత్నంలో వున్నారు. చెప్పండి సర్..... నన్నెందుకు దగ్గర్నించి ఇక్కడకు తీసుకొచ్చారు? నన్ను మా వూరు వెళ్ళకుండా ఎందుకు చేశారు?" సీరియస్‌గా అడిగింది నిశాంత.

"నో మిస్ నిశాంత......నేను రైఫిల్‌లోకి తూటాలు నింపే ప్రయత్నంలో వున్న మాట నిజమే. కానీ నేను ఇన్‌సెర్ట్ చేసేది ఆరు బుల్లెట్స్‌ను కాదు. ఒకే ఒక బుల్లెట్‌ను రెండో పాయింట్ .......నిన్నెందుకు తీసుకొచ్చానన్నది......వెయిట్ ఫర్ సమ్ డేస్" నిన్నెందుకు తయారు చేయాలనుకున్నాడో, ఇంకా ఆమెకు ఏఏ టెస్టులు పెట్టాలను కున్నాడో అప్పటికే ఒక నిర్ణయానికొచ్చాడు ఆయన.

అదే సమయంలో రూమ్స్‌లో ఫోన్ మోగింది

"సీ యూ బేబీ......ఉయ్ విల్ మీట్  టుమారో మార్నింగ్ ఓ.కే."

భారంగా నిట్టూర్పు విడిచి లేచి నిలబడింది నిశాంత.

* * * * * * * * *

బిజినెస్ వరల్డ్ బొంబాయి ఆఫీసు........

సాకేత ఫోనందుకుని ఢిల్లీలోని ప్రమోద్ నెంబర్‌కు డయల్ చేసింది.

మూడు నిమిషాల తర్వాత లైన్లోకొచ్చాడు ప్రమోద్.

"గుడ్‌మాణింగ్ సర్.....దేశ్‌ముఖ్ బిజినెస్‌కు సంబంధించిన మీటింగ్స్ ఎటెండ్ కావడంతోపాటు ఆయనీమధ్య ఒక అమ్మాయితో సన్నిహితంగా వుంటున్నాడు సర్" చెప్పింది సాకేత.

"ఆ అమ్మాయి డిటైల్స్, విత్ ఫోటోతోపాటు నాకు కావాలి."

"ఎస్ సర్."

ప్రమోద్ ఫోన్ పెట్టేశాడు ఆవైపు.

సాకేత ఒక్క క్షణం ఆలోచించి ఎక్కడికో  ఫోన్ చేసింది.

"మరో పావుగంట తర్వాత ఒక వ్యక్తి ఆమె ఛాంబర్లోకి వచ్చాడు.

"బోలియే మేడమ్"

తనకేం కావాలో చెప్పింది సాకేత.

పది వేల రూపాల నోట్ల కట్టను టేబుల్ మీద  పెట్టింది సాకేత.

"రేపు సాయంత్రం అయిదు గంటలకు నేను మీ దగ్గరుంటాను" ఆ ఛాంబర్‌లోంచి బయటికెళ్ళబోతూ ఆగిపోయాడు ఆ వ్యక్తి.

దానిక్కారణం సాకేత చేసిన కామెంట్.

"బీ కేర్ ఫుల్ మేన్.....నువ్వు టాకిల్ చేయాల్సిన యువతి దేశిముఖ్ కస్టడీలో వుందని మర్చిపోకు."

పొగరుగా తల ఎగరేశాడు అతను.

"నాకు మీరు అప్పగించిన ఈ పని విలువ పదేవేల రూపాయలు......నాప్రాణాల విలువ కాదు" వింతగా నవ్వి వెళ్ళిపోయాడా వ్యక్తి.

* * * * * * * * * *

బొంబాయి నుంచి గోవాకి వెళ్ళే దారిలో ఎడమ పక్కనున్న విశాలైమ స్లమ్ ఏరియా

కొన్ని వేల గుడిసెలున్నాయి అక్కడ.  బురద, పేదరికం, పేదరికం మనుషుల్ని ఎంత భయంకరంగా తయారు చేస్తుందో అక్కడ మనుషుల్ని చూస్తే తెలుస్తుంది.

ఉదయం ఏడు గంటలు....................

ఆ గుడిసెల్లో ఒక గుడిసెలో

అకస్మాత్తుగా మెలుకువ వచ్చిన నిశాంత కళ్ళిప్పి చూసింది. ఫోమ్ బెడ్ మెత్తదనం లేదు ఏ సీ చప్పుడు లేదు.

లేచి కూర్చుంది భయంగా.

తనెక్కడుందో ఆమెకు అర్థం కావడానికి రెండు నిమిషాలు పట్టింది. పూరిగుడిసె. బురద నేల.

ఇది కలా! నిజమా! తన వంటి వైపు చూసుకుంది క్రితం రాత్రి దేశ్‌ముఖ్ దగ్గర్నించి తన సూట్లోకి వెళ్ళినప్పుడు వేసుకున్న దుస్తులే ఆ తర్వాత ఏమయింది? ఇది కలా? తనని తాను గిల్లుకుని చూసుకుంది కాదు నిజమని తెలియడానికి మరికొన్ని క్షణాలు పట్టింది.

గబుక్కున గుడిసెలోంచి బయటికొచ్చింది.

మురికి సందు. ఆ సందు చివర రోడ్డు అర్థనగ్నంగా ఎవరో స్త్రీ స్నానం చేస్తోంది.

అక్కడ సమీపంలో వున్న కిళ్ళీ బడ్డీ దగ్గర నుంచున్న నలుగురు కుర్రాళ్ళు ఆ స్త్రీ వైపే చూస్తూ హిందీ కామెంట్ చేస్తున్నారు.

ఆ ఏరియా ఎలాంటిదో అక్కడా సన్నివేశాన్ని చూడగానే అర్థమైపోయింది నిశాంతకి.

తను ఇక్కడికి ఎలా వచ్చింది?

ముందుకు ఆడుగువేసింది చెప్పులు లేని కాళ్ళకు బురద అంటుకుంది.

అచ్యుతముని దగరకు రావడం, అక్కడ నుంచి దేశ్‌ముఖ్ దగ్గరకు రావడం......హోటల్ సూట్లో తను వుండడం ఇది కలేనా.......కాదు........కాదు........ఎక్కడో ఏదో జరిగింది.

భయంతో ఆమె గుండెలు గుబగుబలాడాయి.

ముందుకు అడుగేసిన నిశాంతను కిళ్ళీ బడ్డీ దగ్గరున్న నలుగురు కుర్రాళ్ళూ చూశారు.

"అరే భాయ్......దేఖో........దేఖో.......పసంద్ మాల్.......చోకరా" ఒకడుపరుగు ముందుకొచ్చాడు. ఆ వెనక మిగతా ముగ్గురూ.

"స్లమ్‌లో శ్రీదేవి రోయ్" ఒకడు కామెంట్ చేశాడు.

"కాదు........మాధురీ దీక్షిత్" ఇంకొకడు ఆమె భుజమ్మీద చెయ్యి వేస్తూ అన్నాడు.

ఊహించని పరిణామానికి నిశాంత బిత్తరపోయింది.

వెనక్కి పరుగెత్తబోయి ఆగిపోయింది. ఆక్కడ ఇంకొకడు అడ్డంగా ఎటూ పరుగెత్తడానికి వీల్లేకుండా నుంచున్నాడు.

"కొత్తగా వచ్చినట్టుంది చిలక.......పర్వాలేదు......పగలూ రాత్రి ఇక్కడ ఒక్కటే. ఇక్కడిదంతా మామూలే. పైసలు కావాలా చెప్పు" ఒకడు దర్జాగా జేబులో చెయ్యి పెడుతూ అన్నాడు.

అంతవరకూ వున్న భ్రమలన్నీ తొలగిపోయాయి నిశాంతకు.

ఇది కలకాదు. నిజం.

ఇక్కడ నుంచి మొదట తను తప్పించుకోవాలి. రెండు ఎక్కడికి వెళ్ళాలన్నా తనకి డబ్బు కావాలి.

నిశాంత బ్రెయిన్ పనిచేయడం మొదలెట్టింది.

అకస్మాత్తుగా అమె పెదవుల మీదకు చిరునవ్వును తెచ్చుకుంది. "శైరో సాబ్.......భయపడినట్టు నటించాను. నలుగురూ ఒక్కసారంటే కష్టం కదా ఒక్కొక్క రూ మీ జేబుల్లో డబ్బులు తియ్యండి" అంది నిశాంత లేని యిష్టాన్ని నటిస్తూ.

ఒక్కొక్కరూ జేబులో చెయ్యి పెట్టారు ఆనందంగా.

వంద రూపాయల నోటు తీసి ఒకడిచ్చాడు.

యాభై రూపాయలు, నలభై రూపాయలు, పాతిక రూపాయలు. ఆ డబ్బుల్ని తీసి జాకెట్లో దాచుకుని గుడిసె వైపు అడుగు వేస్తూ-

"మొదట నువ్వు రా లోనికి" అని చెప్పి లోనికెళ్ళింది నిశాంత.

వంద రూపాయలిచ్చిన వాడు మిగతావాళ్ళ వైపు గర్వంగా చూసిలోనికి అడుగుపెట్టాడు

అయిదు నిమిషాలు గడిచాయి

లోన్నుంచి పెనుకేక వినబడేసరికి మిగతా ముగ్గురూ లోనికి దూసుకెళ్ళారు.

వంద రూపాయలిచ్చినవాడు బాధగా నేలమీద పొర్లుతూ అరుస్తూన్నాడు ఆ గుడిసెకు వెనక భాగంలో పెద్ద రంధ్రం వాళ్ళను వెక్కిరిస్తూ కన్పించింది.

"ఛోక్రా........టోక్రా దియా" మిగతా ముగ్గురూ బైటకొచ్చి అటూ ఇటూ చూసి గల్లీలలో పరుగెత్తడం ప్రారంభించారు.

పదిహేను వరసల మురికివాడల గల్లీలు దాటి బయటి కొస్తే మెయిన్ రోడ్డు ఆ మెయిన్ రోడ్డు చివర నేషనల్ హైవే. ఒకటి బొంబాయి వైపు వెళ్తుంది. రెండో గోవాకి వెళ్తుంది.

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మెయిన్ రోడ్డు మీద పరుగెడుతోంది నిశాంత.

వెనక అ ముగ్గురూ పరిగెడుతున్నారు.

అలిసిపోయింది నిశాంత. వంటినిండా చెమటలు పట్టేశాయి. ఒకే ఒక రోజులో అధఃపాతాళానికి వెళ్ళిపోయిన తన పరిస్థితిని తల్చుకుంటే తనకే దుఃఖంగా వుంది.

నిశాంతకు, ఆ ముగ్గురు వ్యక్తులకు మధ్య ఇరవై అడుగుల దూరమే వుంది. దారిలో వెళుతున్న రెండు మూడు లారీలు ఆపడానికి ప్రయత్నించి విఫలమైంది ఆ ముగ్గుర్లో ఒక వ్యక్తి జేబులోంచి చాకుతీసి పెనువేగంతో ముందుకు దూసుకు వస్తున్నాడు.

పరుగెత్తలేకపోతోంది నిశాంత.

"హెల్ప్........హెల్ప్......బచావో" అరుస్తోంది.

మెయిన్ రోడ్డు దాటి నేషనల్ హైవే మీదకొచ్చింది అదే సమయంలో రోడ్డుకి కుడివైపు నుంచి ఓ పెట్రోల్ ట్యాంక్ వస్తోంది.

అరుస్తూ చేత్తో సైగ చేస్తోంది ఆపమన్నట్టుగా

మెటాడోర్ వ్యాన్ స్లో అయ్యింది వ్యాన్ ఫ్రంట్ డోర్ తెరుచుకోవడం, నిశాంత ఎగిరి అందులోకి ఎక్కటం......

వ్యాన్ వేగంగా ముందుకు వెళ్ళిపోవడం అంతా క్షణాలలో జరిగి పోయింది.

ఒక్క క్షణం ఏ మాత్రం అలస్యమైనా నిశాంత వాళ్ళకి చిక్కిపోయి వుండేది

ఆయాసాన్ని, ఉద్వేగాన్ని అదుపుచేసుకుంటూ ఒకింత సేపు తనని తాను కంట్రోల్ చేసుకుంటూ కూర్చుండిపోయింది నిశాంత.

డ్రైవర్ నిశ్శబ్దంగా డ్రైవ్ చేసుకుపోతున్నాడు కొద్ది క్షణాలు ఆగాక తలెత్తి చూసింది అక్కడకు బొంబాయి పదిమైళ్ళ దూరంలో వుంది.

రోడ్డు పక్కన మైలురాయి వైపు అకస్మాత్తుగా తల వెనక్కి తిప్పిన నిశాంత-

వెనక సీట్లో కూర్చున్న వ్యక్తిని చూసి ఆశ్చర్యపోయింది.

ఆ వ్యక్తి దేశ్‌ముఖ్.

*    *    *    *    *    *    *    *    *    *    *    *

## Rich people are usvally boring because they pon's face reality.

ఎప్పుడో అయిదారేళ్ళ క్రితం ఎవరి ద్వారో విన్న వాక్యాన్ని ఎక్కడో రాసుకున్నాడు సిద్ధార్థ.

పేపర్ మీదో, నోటు బుక్కులోనో. గుర్తుకురావడం లేదు. వారానికో రోజు అనంతమూర్తి సిద్ధార్థ బుక్స్ అన్నిటినీ వెరిఫై చేస్తాడు. సిద్ధార్థ ఆలోచనల్ని గమనించడం, ఎప్పటికప్పుడు ఒక రిపోర్ట్‌ను తయారుచేసి, మహంతకు పంపడం అనంతమూర్తి రెస్పాన్స్ బిలిటీలో ఒకటి

తను నోటు పుస్తకాలు మీద రాసుకున్న రాతల్నీ, గీసుకున్న గీతల్నీ ఎప్పటికప్పుడు చెరి పేసుకోవడం ఎప్పుడో అలవాటు చేసుకున్నాడు సిద్ధార్థ.

కానీ ఈ వాక్యాన్ని పదిలంగా రాసి దాచుకున్న గుర్తుంది అతనికి. వెతుకుతున్నాడుస

అతి సుకుమారం వల్ల అంతలోనే అలసిపోయాడు సిద్దార్థ.

ఆలోచిస్తూ కూర్చున్నాడు.

తనలాంటి పాతికేళ్ళ వయసులో వున్న కుర్రాళ్ళు ఏం చేస్తుంటారు?ఇక్కడకు రాకపూర్వం న్యూయార్క్‌లో వుండేవాడు తను రకరకాల డ్రెస్సులు వేసుకుని, కుర్రాళ్ళు అమ్మాయిల భుజాలమీద చేతులు వేసుకుని రోడ్డు మీద తిరగడం ..........సముద్రతీరాల్లో పరిగెత్తడం, బార్లలో

మత్తుగా తాగడం, చిత్తుగా దొర్లడం.......

కోరికగా చూడడం గుర్తుకొచ్చింది.

ఫస్ట్ కిస్ అఫ్ ది లేడీ...........లాస్ట్ పఫ్ ఆఫ్ ది సిగరెట్....... అర్థ నగ్నత యూరోపియన్ కంట్రీస్‌లో కామన్.........ఇక్కడ.......

ఎప్పుడో న్యూయార్క్ నుంచి స్పెషల్ ఫ్లయిట్లో వచ్చినప్పుడు.........కార్లో ఇక్కడికి వస్తున్నప్పుడు.......

రోడ్డు పక్కన నవ్వుకుంటూ వెళ్ళిపోతున్న అమ్మాయిల్ని చూశాడు. పదేళ్ళ క్రితం.....అంతే.....